క్లుప్తంగా

జ్వాలిబాయి మృతికి పిన్నెల్లి నివాళి



వెల్దుర్తి: మండలంలోని మర్సపెంట తండా మాజీ సర్పంచి గాంధీ నాయక్ తల్లి జరపాల జ్వాలిబాయి మృతి చెందారు. మృతదేహానికి వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ



కారెంపూడి: ఉపాధి హామీ పనులను కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లేబర్ మొబలైజేషన్ జాగ్రత్తగా చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి నెల వరకు వేతనాలు అందాయా లేదా అని ఆరా తీశారు. ఇంకా ఫాం పాండ్స్ పనులు ప్రారంభించని అధి కారులు సోమవారం నాటికి తప్పకుండా ప్రారంభించాలని కలెక్టర్ కోరారు. లేకుంటే ఫీల్డ్ అసిస్టెంట్లు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎం డ తీవ్రత దృష్ట్యా పశువుల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన నీటి తొట్లను పరిశీలించారు. తొట్ల నిర్మాణంలో కొలతలు కచ్చితంగా ఉం డాలని వక్రీకరణలు చేస్తే చర్యలు తీసుకుం టామని చెప్పారు. ఆయన వెంట డ్వామా పీడీ సిద్ధి లింగమూర్తి, ఆర్డీఓ మురళీకృష్ణ, తహ సీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

మాచర్ల: పట్టణానికి చెందిన బాలిక అదృశ్యం పై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీ సులు తెలిపిన వివరాలు.. పట్టణానికి చెందిన ఓ కుటుంబాని చెందిన బాలిక కుటుంబ సభ్యు లతో కలసి రాత్రి పడుకుంది. ఈనెల 23 ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి కనిపించలేదు. బాలిక ఆచూకీ కోసం బంధు వులు, చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవ డంతో బాలిక తల్లిదండ్రులు శుక్రవారం పోలీ సులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మలేరియాపై అవగాహన ర్యాలీ

మాచర్ల: ప్రపంచ మలేరియా నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కోర్టు బజారులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి డి.లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మలేరియాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉం చుకోవాలని కోరారు. దోమలు పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు, వైద్య సిబ్బంది మలేరియాపై ప్రజ లకు అవగాహన కల్పించాలని చెప్పారు. మలే రియా అంతం చేద్దాం నినాదంతో ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో మలేరియా సూపర్ వైజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బార్ అసోయేషన్ ఆధ్వర్యంలో నాయమూర్తికి సన్మానం

పిడుగురాళ్ల: పట్టణంలోని కోర్టు న్యాయమూర్తి మురళీ గంగాధర్‌రావును బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సన్మానించారు. పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా పని చేస్తూ రంపచోడవరానికి బదిలీపై వెళ్తుండగా సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు కె.కుమారస్వామి, సీనియర్ బార్ అసోసియేషన్ మెంబర్ దారా చెన్నయ్య, సెక్రటరీ కోవూరి వెంకటేష్, మెంబర్స్ పి.మాణి క్యం, మందా జాకబ్, ఎం.శ్రీనివాసరావు, కె.వి.వి.కోటేశ్వరరావు, పి.నవ్య ఉన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింత లలోని రేగులమాన్యం కాలనీలో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు పూరిగుడిసె దగ్ధ మైన ఘటన చోటుచేసుకుంది. వివరాలు.. కాలనీలో చలంచర్ల శ్రీను పూరిట్లో నివాసం ఉంటున్నాడు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె కాలిపోయింది. స్పందించి మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, పీహెచ్‌సీ మాజీ చైర్మన్ బి.రామకృష్ణ నిత్యావసరాల కొనుగో లుకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందిం చారు. కార్యక్రమంలో వీఆర్వోలు పాశం నాస ర్‌రెడ్డి, విగ్నేష్, పార్టీ నాయకులు మూలి రాజారెడ్డి, ఎస్.శ్రీనివాసరావు, మరాసు శ్రీను, బాలస్వామి, హనుమంతు, గోపయ్య, మూలి రాయపురెడ్డి పాల్గొన్నారు.

క్షతగ్రాతులకు వైద్య సాయం

మాచవరం: మండల కేంద్రమైన మాచవరం పోలీస్‌స్టేషన్ వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి ద్వి చక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఘటనలో ద్వి చక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. అదే సమయంలో మాచ వరం వైపు వెళుతున్న వైఎస్సార్ సీపీ వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింత లపూడి అశోక్‌కుమార్, వాహనం దిగి గాయప డిన క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

ఉగ్రవాదాన్ని అరికట్టాలని కొవ్వొత్తుల ర్యాలీ



దాచేపల్లిలో కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

దాచేపల్లి: కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులకు నిరస నగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతిచెందిన మృతుల కుటుంబాలకు నేతలు సంతాపం తెలి పారు. నారాయణపురంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లా సెంటర్‌లో మానవహారంగా ఏర్పాడ్డారు. అక్కడ నుంచి దాచేపల్లిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శనగా వెళ్లి మృతుల కుటుంబాలకు నివాళు లర్పించారు. కాశ్మీర్‌లో దేశ ప్రజల ప్రాణాలు బలితీ సుకున్న ఉగ్రవాదులను మట్టుబెట్టాలని, ఉగ్రవాదు లను ఏరివేసి దేశంలో శాంతికి సహకరించాలని నేతలు కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కందుల జాను, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, నాయకులు మందపాటి రమేష్‌రెడ్డి, షేక్ జాకీర్‌హు స్సేన్, కొమెరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్ భాషా, వేముల శ్రీహరి, జక్కా అశోక్, మునగా శ్రీనివాసరావు, కొలా జంపాలరెడ్డి, వంగా పద్మావ తి, నాళం శ్రీనివాసరావు, మందపాటి దుర్గారావు, పరిమి బాబు, కొమ్ము బుజ్జి, దేవళ్ల రఘు, జంగాల సింగరయ్యయాదవ్, గరిణే పుల్లారావు, ముండ్రా శ్రీనివాసరావు, మేడతి నరసింహరావు, పసుపులేటి నరసింహారావు, ఉల్లేరు హనుమంతరావు, షేక్ సైసావలి, షేక్ దాడీ, వలి, రాచకొండ కోటయ్య, బండ్ల అఖిల్ పాల్గొన్నారు.

ఉగ్రవాద దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

పిడుగురాళ్ల: ఉగ్రదాడులు నిర్వహించిన వారిని ఉపేక్షించేవద్దని, దాడులుకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎండీ ఉస్మాన్ మేస్త్రీ అన్నారు. పట్టణంలోని మర్కస్ మసీదు(పెద్ద మసీదు) వద్ద అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్ము కశ్మీర్‌లో ఉగ్రదాడికి నిరసనగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎండీ ఉస్మాన్ ముస్త్రీ మాట్లాడు తూ... దేశ సమగ్రతను దెబ్బతీయటానికి అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడి చేయ టాన్ని పిరికి పంద చర్యగా అభివర్ణించారు. అమా యకపు ప్రజలపై విరుచుకుపడ్డ వారు ఏ దేశం వారైనా, ఎక్కడి వారైనా ఎంతటి వారైనా, ఎంతటి వారైనా దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదులకు ఊతమిస్తున్న ఏ దేశం వారైనా సరే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, మతతత్వ ఉగ్రవాదుల చర్యల వలన దేశం కోసం స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలను అర్పించిన ముస్లిం సేవలకు చెదలు పడుతు న్నాయని అన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ జమాత్ అమీర్ షేక్, షేక్ జైలాబ్దిన్, సుభాని, మైనార్టీ నాయకులు ఎండీ గఫార్, అంజుమన్ కమిటీ సెక్రటరీ షేక్ మస్తాన్‌వలి, పఠాన్ మాబు, ఇస్లాం హిందూ నాయకులు అబ్దుల్‌కరీం, మౌలానా, సూఫీ రెహమాన్, జాని, సయ్యద్ భాషా, లతీఫ్, ఎండీ రషీద్, సిద్ధక్, జాకీర్, ముక్తి అబ్దుల్ ఖాదర్, ఆఫీస్ ఖాదర్, మీరావలి, జానిబాషా, జమాల్ పాల్గొన్నారు.

ఇస్లాంకు, టెరరిస్టులకు సంబంధం లేదు : ముఫ్తీ మౌలానా షార్ఫుదిన్

ఇస్లాంకు, టెరరిస్టులకు సంబంధం లేదని ముఫ్తీ మౌలానా షార్ఫుదిన్ అన్నారు. పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూఫీ మసీద్ వద్ద ఉగ్రదాడిపై నిరసన కార్యక్రమాన్ని నమాజ్ అనంతరం ముస్లిం అందరు జాతీయ జెం డాలు, నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని ప్రద ర్శించారు. మృతులకు సంఘీభావంగా నల్లబ్యాడ్జీ లతో నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మునీబ్ మట్లాడుతూ... ఉగ్రదాడులు అమాయకపు ప్రజ లపై చేయటం పరికితనం అన్నారు. దేశంలో హిం దువులు, ముస్లిం మధ్య గొడవలు పెట్టాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో సూఫీ మసీద్ ముతవల్లి షేక్ రజాక్, షేక్ షరీఫ్, షేక్ మున్నా, సయ్యద్ ఆరీఫ్, గోల్డ్ సైదా, ఖాజుద్దీన్, నన్నెసా, ఖాశీం, సుభానీ, నాగూర్, రజాక్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

జాతీయ జెండాతో ర్యాలీ..

పట్టణంలోని కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ జెండాతో నిరసన ర్యాలీని ప్రదర్శించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం నుంచి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ఉగ్రదాడికి నిర సన తెలిపారు.

ఉగ్రవాద దాడులకు నిరసన..

దాచేపల్లి: కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులను ముస్లిం నేతలు ఖండించారు. స్థానిక మర్కస్ మసీద్‌లో నమాజ్ ముగిసిన తరువాత ఉగ్రవా దుల దాడులకు నిరసన తెలిపారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవా దుల దాడులను ఖండిస్తున్నామని, ఇటువంటి దాడులతో ఉగ్రవాదులు తీవ్ర నష్టం చవిచూ డాల్సి వస్తుందని ముస్లిం మతపెద్దలు హెచ్చరిం చారు. కార్యక్రమంలో ముస్లిం నేతలు షేక్ సుభా నీ, బుగ్గల జానీ, షేక్ మహ్మద్‌జానీ, షేక్ సైసావలి, ముస్లింలు పాల్గొన్నారు.

ఐకమత్యంతో ముందుకు సాగాలి

నగర పంచాయతీ చైర్మన్ షేక్ బడేజానీ



నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

గురజాల: అన్ని మతాల వారు ఐకమత్యంతో ముందుకు సాగాలని నగర పంచాయతీ చైర్మన్ షేక్ బడేజానీ అన్నారు. స్థానిక పెద్ద మసీదులో శుక్రవారం కశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడుల్ని నిరసిస్తూ ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బడేజానీ మాట్లాడుతూ దేశ ప్రయోజనాలకు, సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఏ చర్యలను అయినా ముస్లిం సమా జం ఖండిస్తుందని చెప్పారు. పాకిస్తాన్ చేసిన ప్రేరేపిత ఉగ్రవాదులను ఆయన తీవ్రంగా ఖం డించారు. అన్నిమతాల వారు సోదరుల వలే ఆనందంగా ఉంటే కొన్ని శక్తులు ఈ ఐక్యతను దెబ్బతీసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు. కార్యక్రమంలో మసీదు పెద్ద యునస్, సీపీఐ హుస్సేన్, బషీర్, నాగులుమీరా, అబ్దుల్లా, మస్తాన్‌వలి, సహారా బాబు, బుడే తది తరులున్నారు.



సూఫీ మసీద్ వద్ద జాతీయ జెండాలు, నల్ల జెండాలతో నిరసన



దాచేపల్లిలో నిరసన తెలుపుతున్న ముస్లింలు

28 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

రెంటచింతల: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు స్థానిక శాఖాగ్రంథాలయంలో ఈ నెల 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు గ్రంథాలయ అధికారి రాయపాటి రాజకిశోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో 10 సంవత్సరాలు నుంచి 15 సంవత్సరా లోపు (6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు) విద్యార్థులు సద్వినియోగం చేసుకుని వారు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని కోరారు. విజ్ఞాన శిబిరంలో విద్యార్థుల తల్లిదం డ్రులు, ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు, పాఠకులు కూడా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఈ శిబిరం లో కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు చెప్పుట, చిత్ర లేఖనం, పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్, గేమ్స్ వంటి అంశాలు జరుగుతాయన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.


'సురక్షిత గ్రామ జ్యోతి'పై గ్రామ కార్యకర్తలకు శిక్షణ



శిక్షణలో సేఫ్ గ్రామాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

పెదకూరపాడు : మహిళా శిశు సంక్షేమ శాఖ పెద కూరపాడు సెక్టార్ పరిధిలోని మూడో అంగన్‌వాడీ కేంద్రంలో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యకర్తలకు 'సురక్షిత గ్రామ జ్యోతి' పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ల్యాంప్ సంస్థ కో ఆర్డినే టర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎస్.సోమయాజులు పాల్గొని మాట్లాడుతూ మై ఛాయిస్, ల్యాంప్ సంస్థ నిర్వహిస్తున్న ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం సురక్షిత గ్రామాల కోసం పని చేస్తున్న గ్రామ స్థాయి కార్యకర్తలకు చాలా అవసర మన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, బాల్య వివాహాలు, గృహ హింస, మానవ అక్రమ రవాణా లాంటివి నిరోధించేందుకు కార్యకర్తలకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. క్రోసూరు ప్రాజెక్టు శిశు సంక్షేమ శాఖ బాలల అభివృద్ధి, రక్షణ అధికారి సరళ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, గృహ హింస, బాల్యవివాహాలు ఒకదానితో ఒకటి ముడి పడి ఉన్నాయన్నారు. గ్రామాల్లో కుటుంబ వ్యవస్థ బలోపేతంతో వీటిని అరికట్టగలమన్నారు. ల్యాంప్ సంస్థ కో ఆర్డినేటర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడు తూ గ్రామ స్థాయిలో కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో స్టేక్ హోల్డర్స్ పుస్త కాలను కార్యకర్తలకు ఉచితంగా పంపిణీ చేశారు. శిక్షకుడు బాజీ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ మానవ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ లాం టి సోషల్ మీడియాకు ఎక్కువగా ప్రభావితులై అక్రమ రవాణాకు గురవుతున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మున్నీ, మహిళా పోలీసు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెగిన విద్యుత్ వైరు.. పట్టించుకోని సిబ్బంది



పాండురంగు కుమారస్వామి



తెగి కింద పడిన విద్యుత్ వైరు

అచ్చంపేట: ఇటీవల వీచిన భీకర గాలులకు విద్యుత్ వైర్లు తెగి పది రోజులు కావస్తుంద ని, వైరులో విద్యుత్ సరఫరా అ వుతుందని వెంటనే క్రమబద్ధీక రించాలని స్థానిక విద్యుత్ సిబ్బందికి చెప్పినా పట్టించుకో వడం లేదని మండలంలోని పెదపాలెం గ్రామానికి చెందిన నల్లమోతు పాండురంగ కుమారస్వామి విలేకరు లకు మొరపెట్టుకున్నారు. గ్రామంలోని పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గల తన భూమిలో ఈ నెల 16వ తేదీ తెల్లవారుజామును వీచిన గాలులకు తన పొలం నుంచి వెళ్లే విద్యుత్ వైరు తెగి కింద పడిందని, ఆ వైరు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు వినియోగిస్తారన్నారు. వైరు తెగి కింద పడిన విషయం గ్రామానికి చెందిన లైన్‌మెన్‌కి పలుమార్లు చెప్పానని అయినా పట్టించుకోలేదని చెప్పారు. వైరులో విద్యుత్ సరఫరా అవుతుందని, వైరుకు చుట్టూ నల్లటి స్లీవ్ ఉండటం వల్ల పెద్దగా ప్రమాదం చోటుచేసుకోలేదని తెలిపారు. లేకుంటే పొలాల్లో మేతకు వెళ్లే గేదలు ఈ పాటికి మృత్యువా త పడేవన్నారు. ఇప్పటికైనా విద్యుత్ సిబ్బంది స్పం దించి వెంటనే తెగిన విద్యుత్ వైరును క్రమబద్ధీకరిం చాలని బాధిత రైతు నల్లమోతు పాండురంగ కుమా రస్వామి కోరారు.

ఏసు చూపిన మార్గంలో నడవాలి




మాచర్ల: ప్రతి క్రైస్తవుడు క్రీసును ఆరాధిస్తూ ఆయన బోధనలు అనుసరించాలని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూచిం చారు. శుక్రవారం పట్టణంలోని సెరిన్ కాలనీలో మాచర్ల యోహాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో సుఖంగా జీవించాలన్నారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రార్థనల్లో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బి.సుబ్బారెడ్డి, మాచర్ల సుందరరావు, మందా సంతోష్, మాచర్ల యోహాన్ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ

నకరికల్లు: ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతుల కల్ప నతో పాటు మహిళల ఉపాధికి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నా రు. స్థానిక ఎస్సీ కాలనీలో మంచినీటి పైపులైన్ ప్రా రంభోత్సవంతో పాటు మహిళలకు కుట్టు మిషన్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకరికల్లులోని ఇందిరమ్మ కాలనీలో రూ.9.80 లక్షలతో తాగునీటి పథకం పైపులైనులు ని ర్మించి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. మహిళల ఉపాధికి ఉచిత కుట్టు మిషన్‌లు పంపిణీ చేసి టైలరిం గ్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించామన్నారు.

కాపులంతా ఐక్యతతో ఉండాలి



అచ్చంపేట: రాష్ట్ర జనాభా లో అధిక శాతం ఉన్న కా పులంతా ఐకమత్యంతో ఉండి అన్ని రంగాల్లో రా ణించాలని కాపునాడు జాతీయ అధ్యక్షుడు గాళ్ల సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక సాయిబాబా కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం జరిగిన పెదకూరపాడు నియోజకవర్గ కాపునాడు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాపునాడు జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మిశెట్టి పార్థసారథి అధ్యక్షత వహించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను పటిష్ట పరచుకోవాలని సుబ్రమణ్యం సూచించారు. అనంతరం పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల నియోజకవర్గాలకు కాపు నాడు, మహిళా కాపునాడు, యువ కాపునాడు కార్యవర్గాలను నియమించారు. కమిటీ బాధ్యులు సుమారు 80 మందికి నియామక ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాపునాడు అధ్యక్షుడు పోలిశెట్టి వెంకట సత్యనారా యణ, పలు ప్రాంతాల నుంచి వచ్చిన కాపునాడు సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారుల మృతి ఎంతో బాధాకరం

మాజీ ఎమ్మెల్యే కాసు



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: సరదాగా ఈతకు వెళ్లి బావిలో కూరు కుపోయి చిన్నారుల మృతి ఎంతో బాధాకరమని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కొత్తపాలెం ఎస్సీ కాలనీకి చెందిన చిన్నారులు వేమవరపు జస్వంత్, పప్పుల యేసురాజులు మృత దేహాలను శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట జెడ్పీటీసీ సభ్యుడు శివాయాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్, మాచవరం సర్పంచి రాగిడి నరేష్, పిడుగురాళ్ల మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, ఎం పీటీసీ గురవయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు దారం లక్ష్మిరెడ్డి, అంబటి కోటయ్య, అనిల్ కుమార్ ఉన్నారు.

బహిరంగ వేలం ద్వారా రూ.94 వేల ఆదాయం

రెంటచింతల: మండలంలోని మిట్టగుడిపాడులోని వేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన 12.50 ఎకరాల భూముల కౌలు హక్కుల వేలం స్థానిక ఆలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. వేలం ద్వారా రూ.94 వేల ఆదాయం వచ్చినట్లు ఈఓ గాదె రామిరెడ్డి తెలిపారు. సర్వే నంబర్ 87లోని 2.50 ఎకరాల మెట్ట భూమిని గాదె శౌర్రెడ్డి రూ.25 వేలకు, సర్వే నంబర్లు 263,264లలో ఉన్న ఐదు ఎకరాల మెట్ట భూమిని జి.శౌర్రెడ్డి రూ.38 వేలకు, సర్వే నం బర్ 230లో ఉన్న ఐదు ఎకరాల భూమిని చింత నర్సింహారావు రూ.31 వేలకు బహిరంగ వేలం పాటలో భూములు దక్కించుకున్నట్లు తెలిపారు. గత ఏడాది ఈ భూముల ద్వారా రూ.61,500 ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.94 వేల ఆదాయం వచ్చినట్లు దీంతో గత ఏడాది కన్నా ఈ ఏడాది దేవస్థానానికి రూ.32,500 ఆదాయం అదనంగా వచ్చిందన్నారు. కౌలుకు పాడుకున్న వారికి 2025-2026 నుంచి 2027-2028 వరకు మూడేళ్ల పాటు కౌలు హక్కులు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో రెంటచింతల శివాలయం అధ్యక్షులు పల్లెర్ల లక్ష్మారెడ్డి, వేణుగోపాల స్వామి ఆలయం అర్చకులు వద్దమాను రమణా చార్యులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత శిక్షణ తరగతులు



అధ్యాపకులను సత్కరిస్తున్న విద్యార్థులు

మాచర్ల: పట్టణంలోని రామకృష్ణా సేవాసమితి ఆధ్వర్యంలో 24 రోజులుగా నిర్వహిస్తున్న పాలిటె క్నిక్, ఏపీ ఆర్జేసీ ఉచిత కోచింగ్ శుక్రవారం ముగి సింది. మాచర్ల శ్రీశైలం రోడ్డులో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం శుక్ర వారం నిర్వహించారు. రామకృష్ణా సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందురెడ్డి, సబ్జెక్టులు బోధిం చిన మల్లికార్జున శాస్త్రి, జీ.వి.కె.ప్రసాద్, ఈశ్వ రరావు, నాగార్జున, ఆదినారాయణ, ఆవుల ఆంజనే యులు, కె.కోటేశ్వరరావు, శ్రీనివాసరావులను అభి నందించారు. ఆయా సబ్జెక్టుల్లో ఉచితంగా కోచింగ్ ఇచ్చిన అధ్యాపకులకు విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎ.సుందరయ్య, ముత్యాలపాపిరెడ్డి, శాంతాబాయి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభం



ఎడ్ల ప్రదర్శనలో బండలాగుతున్న ఎడ్ల జత

దాచేపల్లి: రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వీర్ల అంకమ్మతల్లి తిరునాళ్ల సందర్భంగా దాచేపల్లిలో జరుగుతున్న ఈ పోటీలను నాయకుడు తంగెళ్ల శ్రీనివాసరావు, అంకారావు, నర్రా పుల్లయ్య, గోళ్ల నారాయణ, పగ డాల బాస్కరరావు ప్రత్యేకంగా పూజలు చేసి ప్రారంభించారు. జాక్‌పాట్ విభాగంతో ప్రారంభ మైన ఈ పోటీలో 15 ఎడ్లజతలు పాల్గొన్నాయి. గుడా శ్రీనివాసరావు ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో 6 విభాగాల్లో జరుగుతున్న ఈ పోటీలను తిలకించేందుకు రైతులు భారీగా తరలివచ్చారు. బండలాగేందుకు ఎడ్లజతలు పోటీపడ్డాయి. ఈ ప్రారంభ కార్యక్రమం లో కమిటీ సభ్యులు కొప్పుల గిరి, అనిశెట్టి శ్రీని వాసరావు, కానుగొలు ప్రశాంత్, గురజాల మల్లికా ర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్య విద్యార్థికి బంగారు భవిత



నకరికల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

నకరికల్లు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరి చారని ఎంఈఓ-2 ఎంఎల్ఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం సన్మానం చేసి అనంతరం నకరికల్లులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు టి.నగేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన ఎస్.శ్రీనిజ 585, వి.వెన్నెల 582, పి.మ ల్లిఖార్జున 581, ఎల్.లక్ష్మీప్రసన్న 577, షేక్ ఫర్జానా పర్వీన్ 565, యాస్మిన్ 557, నజ్మ 550.. ఇలా 550 మార్కులకు పైగా ఏడుగురు 500కు పైగా 15 మంది విద్యార్థులు సాధించారన్నారు. వారాంతపు పరీక్షలు, క్రీడలు, లైబ్రరీ, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ఈ ఫలి తాలకు తార్కాణమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కాసా మల్లిఖార్జునరావు, ఎంఐఎస్ కో ఆర్డినే టర్ బత్తిన మల్లిఖార్జునరావు, కె.వెంకటేశ్వర్లు, ఎం.అ శోక్, టి.కిరణ్మయి, కె.ప్రేమకుమారి, సువర్ణరాజు, శివ కుమారి, మేదరమెట్ల స్వామి, కె.వీరమ్మ, కె.వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సాయి నివేద్

మాచవరం: మండల కేంద్రమైన మాచవరం స్కాలర్స్ స్కూల్‌లో ఉన్నం చారిటబుల్ ట్రస్టు, ఉన్నం హాస్పిటల్(పిడుగురాళ్ల) ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ఉన్నం నాగమల్లేశ్వరరావు(ఆర్థోపెడిక్), డాక్టర్ పి.సాయి నివేద్(జనరల్), డాక్టర్ ఎం.వెంక టరామిరెడ్డి(పీడియాటిక్స్) పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో పీఆర్ఓ శివప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వరిలో పంట కోత ప్రయోగం



బెల్లంకొండ: మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం వరి పైరులో పంట కోత ప్రయోగాన్ని నిర్వహిం చినట్లు మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య తెలి పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతు యాకసిరి రవికి చెందిన పొలంలో పైరును పరిశీలించినట్లు తెలిపారు. 5-5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోతను నిర్వహిం చి ధాన్యం నూర్పిడి చేయగా 14.200 కేజీల తడి ధాన్యం దిగుబడి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి గోపి, అగ్రికల్చర్ అసిస్టెంట్ అయ్యప్ప, రైతులు పాల్గొన్నారు.